# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

బుధవారం 11, మార్చి 2026


### రామగుండం కమిషనరేట్‌లో

# ఎస్ఐల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన రామగుండం సీపీ

మంచిర్యాల, మార్చి 10, ప్రభాతవార్త

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పరిపాలనా సౌలభ్యం కోసం పలువురు సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ రామగుండం సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బదిలీలు తక్షణమే అమలులోకి వస్తాయని వెల్లడించారు. నేన్నెల పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న కుందరపు ప్రసాద్‌ను తాండూర్ పోలీస్ స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. రామగుండం సీసీఆర్‌బీలో పనిచేస్తున్న కె. మహేందర్‌ను నేన్నెల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా నియమించారు. అదేవిధంగా, ములుగు జిల్లాలో వీఆర్‌లో ఉన్న పి. కోటేశ్వర్‌ను రామగుండం కమిషనరేట్ పరిధిలోని భీమిని పోలీస్ స్టేషన్‌కు ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేశారు. ప్రస్తుతం భీమిని ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఎం. విజయ్‌కుమార్‌ను రామగుండం వీఆర్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ అయిన అధికారులు వెంటనే తమ కొత్త బాధ్యతలు స్వీకరించి, ఆ వివరాలను కమిషనరేట్ కార్యాలయానికి నివేదించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్టం చేసేందుకు ఈ మార్పులు చేసినట్లు తెలుస్తోంది.

# యువత ఉద్యోగ రంగంలో రాణించాలి...

- ఉద్యోగ కల్పన కల సహకారం చేసుకున్న యువత
- వివిధ రంగాలలో 2100 మంది యువతకు ఉద్యోగ అవకాశం కల్పించిన జిల్లా పోలీసులు
- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్




ఇచ్చోడ, మార్చి 10, ప్రభాతవార్త

యువత ఉద్యోగ రంగంలో రాణించాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ దూరదృష్టితో జిల్లా అభివృద్ధికి తోడ్పడుతూ దాదాపు నాలుగువేల ఉద్యోగాల కల్పనకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించరు. ఈ జాబ్ మేళలో ఆదిలాబాద్, హైదరాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలోని 67 కంపెనీలు పాల్గొని యువతీ, యువకులకు ఉద్యోగాలను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన 7500 యువత పాల్గొని జాబ్ మేళా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఐటీ కంపెనీల నుండి ఉద్యోగ అవకాశాలు, హెల్త్ కేర్, బ్యాంకింగ్, ఆటోమొబైల్, నర్సింగ్, మార్కెటింగ్, డ్రైవింగ్, సెక్యూరిటీ, టెక్నికల్, ఫార్మ, హెచ్ఆర్, ఎయిర్ పోర్ట్ ల నందు 13 నుండి 40 వేల రూపాయలు జీతం వచ్చే ఉద్యోగాలను యువత సాధించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎక్కడ ఉద్యోగం వచ్చిన యువత చేజార్చుకోవద్దని, వచ్చిన ఉద్యోగాన్ని చక్కగా నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగాలని యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మెదలాలని తెలిపారు. చదువుకు తగ్గ ఉద్యోగం వచ్చిన వారు ముఖ్యంగా అంచెలంచలుగా ఎదిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని సుమారుగా 2100 ఉద్యోగాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ఎటువంటి బ్రోకర్లు లేకుండా మధ్యవర్తులు లేకుండా ఉద్యోగం సాధించడంతో చాలా సంతోషం, ఆనందకరమని, ఉద్యోగం సాధించిన యువతి యువకులు తమ కృతజ్ఞతలు జిల్లా పోలీసు శాఖకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి కే ప్రభాకర్ రావు, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మా బొజ్జు పటేల్, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్, అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, ఎఎస్పి లు పి మోనిక, రుత్విక్ సాయి కొట్టే, డిఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్ర వర్ధన్, పోతారం శ్రీనివాస్, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, 24..7 జాబ్ ఏజెన్సీ నిర్వాహకులు పుల్లూరి చందర్, స్కిల్ ట్రైనర్ రఘురామరాజు, 67 కంపెనీల ప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.




### హీరాపూర్‌లో భారీగా

# గంజాయి మొక్కలు స్వాధీనం

★ నలుగురు అరెస్ట్ : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


★ పట్టుబడిన గంజాయి విలువ సుమారు 42 లక్షలు

ఇచ్చోడ, మార్చి 10, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం హీరాపూర్ గ్రామంలో జిల్లా పోలీసులు భారీగా గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. మొత్తం 420 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోగా వాటి విలువ బహిరంగ మార్కెట్లో మిగతా 2లో..







### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధుల శిక్షణ

# విజయవంతం చేయాలి

✪ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

నస్పూర్, మార్చి 10, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధుల శిక్షణను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12వ తేదీన ప్రజా



ప్రతినిధులకు నిర్వహించనున్న శిక్షణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల కార్యచరణ రూపొందించడం జరిగిందని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలలో కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మార్చి 6వ తేదీన మొదలై మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్యం, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ తదితర అంశాలపై కార్యాచరణ అమలు చేయడం జరుగుతుందని, ఆరోగ్యం, అరైవ్ అలైవ్, సంక్షేమం, పిల్లలు భద్రత, వ్యవసాయం, విద్య, యువత, మహిళలు, పర్యావరణం తదితర అంశాలపై ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 12వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలోని గ్రామపంచాయతీల మిగతా 2లో..

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధుల శిక్షణ

# విజయవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సర్పంచ్‌లు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్పొరేటర్లు/కౌన్సిలర్లకు జిల్లా కేంద్రాలలో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ అమలులో వారు నిర్వర్తించవలసిన విధుల పట్ల అవగాహన కల్పించాలని తెలిపారు. శిక్షణలో ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల వివరాలు, అర్హులైన ప్రజలకు అదే విధంగా అమలు చేయడంలో ప్రజా ప్రతినిధులు తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేయాలని తెలిపారు. 99 రోజుల ప్రణాళిక , రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అనంతరం తెలంగాణ పంచాయతీ రాజ్ అండ్ మున్సిపల్ యాక్ట్ ల గురించి ప్రజాప్రతినిధులకు సంక్షిప్తంగా వివరించాలని తెలిపారు. సులభంగా అర్థమయ్యే రీతిలో మాస్టర్ ట్రైనర్ల సహాయంతో ప్రజాప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలని తెలిపారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 99 రోజులకు గాను ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శాఖల వారీగా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, పారిశుద్ధ్య ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని, ఈ ఆఫీస్ ద్వారా పెండింగ్ ఫైళ్ళ క్లియరెన్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో త్రాగునీటికి సంబంధించి నెలకొన్న చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించడం జరుగుతుందని, అమృత్ కి సంబంధించి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు దశల వారీగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి సంబంధించి ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజు మర్మాట్


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న యువరాజు మర్మాట్

**ఉట్నూర్, మర్చి 10,ప్రభాత వార్త :**

స్పెషలిస్ట్ మెగా ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం ఇంద్రవెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును ఆయన సందర్శించారు.నాటు వైద్యంను నమ్ముకూడదని,శిబిరంలో రోగులకు అందుతున్న వైద్య సేవలను, చికిత్సలను ఆయన పరిశీలించి సమీక్షించారు. మందుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాతా శిశుసంరక్షణ టీకాల కార్యక్రమము కంటికి, దంతాలు, ఎముకలు ఆర్థోపెడిక్ క్ జనరల్ ఫిజిషియన్, స్త్రీనిపుణులు, చిన్నపిల్లలవైద్యులు,కంటికి సంబంధించిన వైద్యులు పాల్గొని ప్రజలకు పరీక్షలు చేయడం జరుగుతుంది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వము ప్రజల దగ్గరికి సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని వైద్యులను తీసుకొని రావడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని జిల్లాలోని మహిళా సంఘాలు ఇతరులు అందరు ఉపయోగించుకోవాలని కోరడమైనది. అసంక్రమణ వ్యాధులు బిపి షుగర్ డయాబెటిస్ క్యాన్సర్లు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, వచ్చిన తర్వాత వాటికి సంబంధించిన మందుల గురించి తెలియజేయడం జరిగినది ముఖ్యంగా 14 సంవత్సరములలో పిల్లలకు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల ముఖద్వారా క్యాన్సర్ ను నిర్మూలించవచ్చు అని అన్నారు.అనంతరం ఖానాపూర్ శాసనసభ్యుడు వెడమ బొజ్జు తో కలిసి ఎస్ బి ఐ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇచ్చిన ఆరో ప్లాంట్ ను మరియు బేబీ బర్త్ వార్మింగ్ సెంటర్లు ప్రారంభించారు.

# విద్యార్థులు దృఢమైన సంకల్పం, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే... పదిలో పది జీపీఏ పక్కా

** ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్*


మాట్లాడుతున్న ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్

**జన్నారం, మార్చి 10, ప్రభాతవార్త**

విద్యార్థులు దృఢమైన సంకల్పం, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 10 జీపీఏ సాధించడం పక్కా అని ప్రముఖ సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్ విద్యార్థులకు సూచించారు. జన్నారం మండల కేంద్రంలోని పీతాంబర భవన్ లో మంగళవారం రోజు బాలుర ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం ఏర్పాటు చేసి పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ ప్రకాష్ బాణావత్ మాట్లాడుతూ పరీక్షలు దగ్గరికి వస్తున్న కొలది పిల్లల్లో ఒత్తిడి,భయం పెరిగి ఆందోళన చెందుతారు. పరీక్షల భయాన్ని దూరం చేసుకోవాలంటే దృఢమైన సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ఉండి ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని అన్నారు. పరీక్షలకు వెళ్లే రోజు ఉదయాన్నే నిద్ర లేచి చదువుకొని తేలికపాటి అల్పాహారం తీసుకుని 40 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ప్రణాళిక తయారు చేసుకుంటే అద్భుతమైన విజయాలు సాధిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిరాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### హీరాపూర్‌లో భారీగా

# గంజాయి మొక్కలు స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

సుమారు రూ.42 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించిన వివరాల ప్రకారం, సోన్‌పల్లి గ్రామానికి చెందిన పవర్ మాధవ్ (55) ప్రధాన నిందితుడిగా వ్యవహరిస్తూ ఇచ్చోడ మండలం హీరాపూర్ గ్రామంలోని సుమారు తొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమిలో చనగ పంట మధ్య గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడు. ఈ విషయంపై అందిన విశ్వసనీయ సమాచారంతో ఎస్‌ఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం దాడి నిర్వహించారు. ఈ దాడిలో ప్రధాన నిందితుడు పవర్ మాధవ్ వద్ద 390 గంజాయి మొక్కలు లభించగా, మిగిలిన నిందితులు ఆత్రం దత్తాత్రి (23), షేక్ ముజాయిద్ (24), షేక్ ఆరిఫ్ (42) వద్ద తలా 10 గంజాయి మొక్కలు లభించినట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు మిగిలిన నిందితులకు గంజాయి సేవించే అలవాటు పెట్టి, అదే సమయంలో గంజాయిని జాతీయ రహదారి వద్ద ప్రయాణించే లారీ డ్రైవర్లకు విక్రయించమని చెప్పి వ్యాపారం కొనసాగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బుల్లో కొంత మొత్తాన్ని వారికి ఇచ్చి, గంజాయి సరఫరా చేస్తూ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తున్నదని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి సాగు చేసిన వారికి ప్రభుత్వ పథకాలు అందకుండా సిఫారసు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు తమ పొలాల్లో గంజాయి పండించిన 40 మందికి రైతుబంధు వంటి పథకాలు వర్తించకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గంజాయి సాగు లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం ఎవరైనా 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అనుమానితులపై గంజాయి టెస్టింగ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 30 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టె, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్ఐ రమేష్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**చెన్నూరు, మార్చి 10, ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ లీడర్లు డబ్బులు పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు చేసిన సందర్భంలో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై చెన్నూరులో కేసు నమోదైన విషయం విదితమే. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మంగళవారం రోజు చెన్నూరు కోర్టుకు హాజరయ్యారు. గత నెల 13న జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ రోజు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు డబ్బులు పంచుతున్నారని స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద నిరసన తెలుపడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో భాగంగా మంగళవారం ఆయన కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారసత్వంతో రాజకీయాల్లోకి రాలేదని, స్వరాష్ట్ర సాధనలో భాగంగా రాష్ట్రం కోసం రాజీలేని పోరాటం చేసి వచ్చానని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో చెన్నూరులో మేము నాలుగు సీట్లు గెలిచినప్పటికీ వారికి ఎంతో సహకరించామని, అదే క్యాతన్ పల్లి విషయంలో వీళ్ళు దేనికోసం గొడవలు చేస్తున్నారని మండిపడ్డారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి

**తాండూర్, మార్చి 10, ప్రభాతవార్త :**

గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కాసిపేట సర్పంచ్ ముదాం వనజ అన్నారు. కాసిపేట అంగన్ వాడి కేంద్రంలో మంగళవారం ఎ.ఎల్.ఎం.ఎస్. కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం టిహెచ్ఆర్ లకు, గర్భిణీలకు, బాలింతలకు, పాలు, గుడ్లు, బియ్యం, పప్పు, నూనె పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని సుమలత, అంగన్ వాడి టీచర్లు స్వర్ణలత, శారద, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.





సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బౌద్ధ సంఘ నాయకులు



సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న చైర్మన్

# సావిత్రి బాయి పూలే సేవలు మరవలేనివి

**వాంకిడి, మార్చి 10, ప్రభాతవార్త :**

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే భారత దేశంలోని మహిళకు చేసిన సేవలు ఏనాటికి మరువలేనివని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. మంగళవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన సావిత్రి బాయి పూలే 129 వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. బాలికల చదవు కోసం ఎన్నో పోరాటాలు చేశారని,సావిత్రి బాయి అనాటి పోరాట ఫలితమే నేడు భారత దేశంలో బాలికలకు చదవు కొనే అవకాశం కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా ఆర్గనైజర్ వినేష్ ఉప్రే,అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, శ్యామ్ రావు దొండుజి దుర్గే, కార్యదర్శి ఉప్రే రోషన్, కుల పెద్దలు శ్యామ్ రావు లహుజీ దర్గే,రాజేశ్వర్ ఉప్రే ఉపాసకులు విఠల్, రమేష్, వేంకటి, ప్రశాంత్,దత్తు దుర్గే,బల్వంత్ ,భీమ్ రావు,రామ బాయి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి స్ఫూర్తితో మహిళా అభ్యున్నతికి కృషి..

**- లక్షెట్టిపేట మున్సిపల్ చైర్మన్ పర్సన్ దొంత అంజలి-నర్సయ్య**

**లక్షెట్టి పేట, మార్చి 10, ప్రభాతవార్త**

సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తితో మహిళా అభ్యున్నతికి కృషి చేస్తానని లక్షెట్టిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ దొంత అంజలి-నర్సయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంఘ సంస్కర్త, విద్యాప్రదాత, మాత సావిత్రిబాయి పూలే జీవితం ఒక పాఠంగా తీసుకోవాలన్నారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుదలకు అన్ని వర్గాలు కృషి చేయాలన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బిరుదుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు తొగరు రాజు, పెండెం రాజశేఖర్, ఆకెనపల్లి శిల్పతి, సీనియర్ నాయకులు చాతరాజు రాజన్న, శెనిగరపు లింగన్న, లింగంపల్లి వెంకటేష్, వేముల ప్రేమ్ సాగర్, సామనపల్లి కిషన్, బీసీ నాయకులు హనుమాండ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడవాలి..

**ఉట్నూర్, మర్చి 10,ప్రభాతవార్త :**

సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడవాలి లంబాడిలా ఐక్యవేదిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు, న్యూ నలందా పాఠశాల కరెస్పాండెంట్ జాదవ్ వసంత్ రావు అన్నారు. మంగళవారం వర్ధంతి సందర్భంగా మండలంలోని లింగోజితండా ఎక్స్ రోడ్డు గ్రామం న్యూ న్నలదా పాఠశాలలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు.అయన మాట్లాడుతూ.. మహిళా విద్యకు పునాది వేసి, సమాజంలో సమానత్వం కోసం పోరాడిన మహనీయురాలు అన్ని అన్నారు.పురుషులు కూడా ప్రస్తుత కాలంలో ప్రతి ఒక మహిళలకు గౌరవం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రి, మార్చి10, ప్రభాతవార్త**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మందమర్రి పట్టణ కార్యాలయంలో ప్రముఖ సామాజిక సంస్కర్త, మహిళా విద్యకు మార్గదర్శకురాలైన సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మందమర్రి పట్టణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సకినాల శంకర్, ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ మాట్లాడుతూ మహిళా విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు అపారమని కొనియాడారు. మహిళలకు విద్యా హక్కు కల్పించేందుకు ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బేర వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ యదలాపురం రాజు, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, రాయబారపు వెంకన్న, పెండ్యాల గౌతమ్, గట్ల సారంగపాణి, రవి, సభ్యులు, పట్టణానికి చెందిన పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**మంచిర్యాల, మార్చి 10, ప్రభాతవార్త**

సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతిని సిపిఎం మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. అట్టడుగు వర్గాల వారికి చదువుతో పాటు మనిషికి విలువ సావిత్రిబాయి పూలే చేసిన త్యాగం, కృషి ఫలితమే వచ్చింది. ఆనాడు మహిళలకు, ఆడపిల్లలకు విలువ లేని రోజుల్లో నుంచి వారికి గౌరవం వచ్చే విధంగా సావిత్రిబాయి పూలే ఎన్నో త్యాగాలు చేశారు.వారి త్యాగాల ఫలితంగా నేడు అట్టడుగు వర్గాల వారు చదువుకోవడం,గౌరవంగా జీవించడం జరుగుతుందని, కానీ నేటి ప్రభుత్వాలు మహిళలకు,ఆడపిల్లలకు రక్షణ కల్పించడం లేదని,మంచిర్యాల జిల్లాలో మహిళలపై వరకట్న వేధింపులు,హత్యలు, ఆత్మహత్యలు కొనసాగుతున్నాయని,సావిత్రి బాయి పూలే చేసిన కృషిని పొగుడుతున్న పాలకులు మహిళల పట్ల గౌరవాన్ని కూడా ఇవ్వడం లేదని,సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నేటి మహిళలు తమ హక్కులు సాధించుకోవడం కోసం ఉద్యమ బాట పట్టాలని సీపీఎం ఆధ్వర్యంలో పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంకే రవి, బోడెంకి చందు, గోమసా ప్రకాష్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ప్రేమ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు,నాయకులు దాసరి రాజేశ్వరి, పయిరాల రాములు, అరిగేలా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ చరిత్రలో మొదటి గొప్ప మహిళ జ్ఞానజ్యోతి సావిత్రిబాయి..

**బెల్లంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త**

భారత దేశ చరిత్రలో మొదటి గొప్ప మహిళ జ్ఞానజ్యోతి అమ్మ సావిత్రిబాయి 129 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ చిలుక రాజనర్సు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదిగ హక్కుల దండోరా, జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిలుక రాజనర్సు మాట్లాడుతు సావిత్రి బాయి 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా, నయాగావ్ అనే చిన్న పల్లెటూల్లో జన్మించి 1840లో తొమ్మిదేళ్ళకే పదమూడేండ్ల మహాత్మ జ్యోతిబాపూలేని పెండ్లి చేసుకొని భర్త సహకారంతో చదువుకున్న అమ్మ సావిత్రిబాయి మొదలుపెట్టిన ప్రతిపని ఈ దేశంలో విప్లవాత్మకమైనది మరియు ఈ దేశంలో మొదటిది అని అన్నారు. అమ్మ సావిత్రిబాయి సమాజం నుండి చీత్కారాలను స్వంత ఇంటి నుండి గెంటివేతను అనుభవించి బ్రాహ్మణుల నుండి దారిలో పాఠశాలకు వెళ్తుంటే తిట్లను పెండ, బురద, రాళ్ళ దెబ్బలను భరిస్తూ తన వెంట సంచిలో ఇంకో జత చీరె జాకెట్ పెట్టుకొని బాలికలకి ముఖ్యంగా ఈ దేశంలోని శూద్ర అతిశూద్ర మహిళలకి చదువు చెప్పిన ఈ దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. కామన్ స్కూల్ సిస్టమ్ ని దేశంలో తొలిసారి నడిపించారు.సార్వత్రిక విద్య కోసం, కులరహిత సమాజం కోసం తన జీవితాంతం పోరాడారు అని అన్నారు. ఆ రోజుల్లో దళితుల కోసమని స్వయంగా తన ఇంట్లో బావిని తవ్వించి మంచి నీళ్ళని అందించారాని.1870 లో తీవ్ర కరువు కి చనిపోయిన కుటుంబాల అనాథ పిల్లలకి 52 పాఠశాలలు నడిపించి భోజన కేంద్రాలేర్పాటు చేసిన నేటి మధ్యాహ్న భోజన విధానానికి ఆద్యురాలు అయ్యారని అన్నారు. బడిబయటి పిల్లలను పాఠశాలలకి ఆకర్షించేందుకు, బాల కార్మికులైన పిల్లలను తమ తల్లిదండ్రులు పాఠశాలలకు పంపేందుకని స్టైఫండ్స్ ఇచ్చిందని.అలాగే వయోజనులకు, పొద్దంతా పని చేసుకునే వారికి రాత్రి పాఠశాలలను నడిపించి. వితంతు పునర్వివాహాలు జరిపించింది అని అన్నారు. బాల్య వివాహాలను అడ్డుకొని. సత్యశోధక సమాజ్ మహిళా విభాగం నిర్వాహకురాలిగా బాధ్యతలను నిర్వహించింది అని అన్నారు. అదే కాకుండా పురోహితులు లేకుండా 1873, డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒక యువకుడికి తన స్నేహితురాలి కూతురుకి పెండ్లి చేసిందని. ఆ రోజుల్లోనే తన తల్లి గారింట్లో గణేష్ అనే బ్రాహ్మణ యువకుడు షార్జా అనే మహర్ యువతి ప్రేమించుకున్నందుకు గ్రామస్తులందరూ గ్రామచావిడిలో బంధించి పరువు హత్యకు పాల్పడబోతుంటే వాళ్ళ మద్యకు వెళ్ళి ధైర్యంగా అడ్డుకుని ఆ జంటని పూనేలోని తన భర్త దగ్గరికి పంపి కులాంతర వివాహాలు జరిపించిన వ్యక్తి అని అన్నారు. 1852లో మహిళా సేవా మండలిని స్థాపించింది.



నివాళులు అర్పించిన జాదవ్ వసంత్‌రావు





నివాళులు అర్పిస్తున్న సిపిఎం నాయకులు

# ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలి

★ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**నిర్మల్, మార్చి 10, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రజల వద్దకు మరింత మెరుగ్గా చేరవేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న "ప్రజా పాలనప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని దిగ్విజయంగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సిఎస్, హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ విసిలో భాగంగా జూమ్ కాల్ ద్వారా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత పకడ్బందీగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు విజయవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన, సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామంలోని ఆదిత్య గార్డెన్స్ లో సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాలపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి, అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ విసిలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార, సిపిఓ జీవరత్నం, డిపివో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**సారంగాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:**

సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామాల్లోని మురికి కాలువలను శుభ్రం చేస్తున్నారు. కౌట్ల(బి) గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు, మురికి కాలువల పూడికతీత పనులు చేపట్టారు. దోమల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇంటి వద్ద ఉన్న చెత్తను తప్పనిసరిగా చెత్త బండిలోనే వేయాలని, రోడ్లపై చెత్త వేస్తే జరిమానా విధిస్తామని సర్పంచ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బల్గూరి అజయ్, ఉపసర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు రోడ్ టాక్స్ మినహాయింపు ఇవ్వాలి

**- జిల్లా కార్యదర్శి సురేందర్**

**సారంగాపూర్, మార్చి 10, ప్రభాతవార్త:**

దివ్యాంగులకు వాహన కొనుగోలులో రాయితీలు, లైఫ్‌టాక్స్ మినహాయింపు ఇవ్వాలని దివ్యాంగుల స్పందన నిర్మల్ జిల్లా కార్యదర్శి సురేందర్ డిమాండ్ చేశారు. సారంగాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దివ్యాంగులకు రోడ్ టాక్స్ మినహాయింపును తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేయాలని కోరారు. వాహన రిజిస్ట్రేషన్ దివ్యాంగుల పేరుతోనే ఉండాలనే నిబంధనతో పాటు, వారే వాహనం నడపాలనే నిబంధన నుండి సడలింపు ఇవ్వాలని విన్నవించారు. దివ్యాంగులకు పూర్తిస్థాయిలో రాయితీలు కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో ఉత్తమ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న ఏఈవో త్రిసంధ్య

**జన్నారం, మార్చి 10, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారిని ఇ.సురేఖ ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన పలువురు మహిళా ఉద్యోగులకు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు, ప్రశంసా పత్రాలు అందచేశారు. అందులో భాగంగానే జన్నారం మండల కేంద్రము లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్న త్రిసంధ్య జిల్లా స్థాయిలో ఉత్తమ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. జన్నారం మండలం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పలు సూచనలు ఇచ్చారు. రైతులకు వివిధ రకాల సలహాలను ఎప్పటికప్పుడు అందిస్తూ వారికి ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ పరిష్కారాలు చూపుతూ రైతులకు దగ్గరయ్యారు. విత్తనాలు వేసిన సమయం నుండి పంట చేతికి వచ్చేంత వరకు చేదోడు వాదోడుగా ఉంటూ రైతులకు భరోసా కల్పించే వారు. తను అందించిన ఉత్తమ సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉమెన్ అవార్డు అందుకున్న త్రిసంధ్యను పలువురు అధికారులు, గ్రామస్తులు, రైతులు అభినందించారు.






## ఎల్లమ్మ ఆలయ పరిసరాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

**దిలావర్‌పూర్, మార్చి 10, ప్రభాతవార్త:**

ఎల్లమ్మ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు ఎంపీఓ గోవర్ధన్ తెలిపారు. మంగళవారం ఆలయ పరిసరాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఆలయ పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా ఈ పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ దివ్య రెడ్డి, ఈవో మహేందర్, ఈసీ వెంకట్రాం, ఉపసర్పంచ్ సుఖేష్, వీడీసీ సభ్యులు బక్కన్న, గుణవంతురావ్, రమణ పాల్గొన్నారు.




## హాస్టల్ తండా గ్రామ పంచాయతీలో మెడికల్ క్యాంపు

**జన్నారం, మార్చి 10, ప్రభాతవార్త**

జన్నారం మండలంలోని హాస్టల్ తండా గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ జయశ్రీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్షయ వ్యాధికి సంబంధించిన టెస్టులు, అలాగే బీపీ, షుగర్ ఉన్నవారు జాగ్రత్తలు తీసుకోవాలి అని, వేసవి కాలం ప్రారంభ సమయంలోనే ఎండలు ముదిరిపోతున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఈ క్యాంప్‌లో డాక్టర్ల చేత పలు సూచనలు తెలిపానని అన్నారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పంచాయతీ సెక్రటరీ అంజయ్య, న్యాయవాది సంతోష్, వార్డు మెంబర్ అశోక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలు వెంటనే పరిష్కరించాలి: టీఎస్ యూటీఎఫ్

**ఇచ్చోడ, మార్చి 10, ప్రభాతవార్త:**

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తాత్సార వైఖరికి నిరసనగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మూడు దశల పోరాటాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా మంగళవారం ఇచ్చోడ మండల కేంద్రంలోని కేజీబీవీ సిబ్బంది తమ డిమాండ్ల సాధన కోసం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దశాబ్దాలుగా విధుల్లో ఉన్నప్పటికీ తమ శ్రమకు తగ్గ వేతనం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస కాలపరిమితి వేతనం అమలు చేయాలని, వెంటనే హెల్త్ కార్డులు జారీ చేయాలని మరియు కేర్ టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందన లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ మల్లికతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ముక్రా (కే) గ్రామంలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**ఇచ్చోడ, మార్చి 10, ప్రభాతవార్త:**

ఇచ్చోడ మండలంలోని ముక్రా (కే) గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గైక్వాడ్ జైపాల్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు కలిసి పారిశుధ్య పనుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మురికి కాలువల పూడికతీత పనులు చేపట్టారు. అలాగే వైకుంఠధామం, సెగ్రిగేషన్ షెడ్ల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఊడ్చి శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ ఈ సందర్భంగా గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పవార్ బాలాజీ, వార్డు సభ్యులు కాకడే సచిన్, సుజాత, ఎకుడి సేంద, కసిబే విష్ణు, పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం, గ్రామస్థులు నవ్లే విలాస్, సంజీవ్, మోరే నారాయణ, కైలాష్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మహిళల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత

**✻ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

నస్పూర్, మార్చి 10, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో మహిళల సంక్షేమం, అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సంబంధాల అధికారి కృష్ణమూర్తి, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, లక్షెట్టిపేట మున్సిపల్ చైర్ పర్సన్ అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్, పెట్రోల్ బంకుల నిర్వహణతో పాటు ఇందిరా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ళ పెంపకం, ఇతర అనేక వ్యాపారాలలో ప్రోత్సహిస్తూ మహిళలను ముందంజలో ఉంచే విధంగా కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాయితీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కుటుంబానికి పెద్దగా మహిళను గుర్తిస్తూ కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో స్వయం సహాయక సంఘాల సభ్యులను భాగస్వాములను చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని, తద్వారా జిల్లాలో 3 శాతం విద్యార్థుల సంఖ్య పెరిగిందని, రాష్ట్రంలోని మంచిర్యాల జిల్లా ముందంజలో ఉందని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మహిళా సంక్షేమం కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి పెరిగే వరకు కుటుంబంలో మహిళల పాత్ర కీలకమైనదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించి విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఐ కె పి, మెప్మా ద్వారా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, ఆరోగ్య మహిళ పథకం ద్వారా మహిళలలో నెలకొన్న దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ దిశగా పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని, తాత్కాలిక ఉపశమనం కాకుండా పూర్తి స్థాయిలో వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 15 సంవత్సరాల వయసు కలిగిన బాలికలకు ప్రభుత్వం హెచ్‌పివి వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తుందని, భవిష్యత్తులో క్యాన్సర్ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన మహిళ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## స్లేట్ విద్యాసంస్థల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన, భద్రత కార్యక్రమం

జన్నారం, మార్చి 10, ప్రభాతవార్త

జన్నారం మండల కేంద్రము లోని స్లేట్ విద్యాసంస్థల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన, భద్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. స్లేట్ హై స్కూల్, సిబిఎస్ఇ స్కూల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన్నారం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో వివరంగా తెలియజేశారు. అలాగే అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా ప్రశాంతంగా ఉండి సరైన విధంగా ఎలా వ్యవహరించాలో విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే బయటకు ఎలా వెళ్లాలి, ఫైర్ ఎక్స్టింగ్విషర్‌ను ఎలా ఉపయోగించాలి, అలాగే అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కూడా విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని, అలాగే అగ్ని ప్రమాదాలపై అవగాహన, నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగి భద్రతపై నమ్మకాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డా. ఎ. శ్రీకాంత్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్స్ ఎ. రజితా రెడ్డి, స్లేట్ ఎక్సెలెన్స్ సిబిఎస్ఇ స్కూల్ ప్రిన్సిపాల్ షిరిన్ ఖాన్, ఏ.ఓ. కృష్ణ,ఉపాధ్యాయులు సంతోష్, నాగేష్, నాగరాజు,విద్యార్థులు పాల్గొన్నారు.




విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జన్నారం ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్



హాజీపూర్ పిహెచ్‌సిలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

హాజీపూర్, మార్చి 10,ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశానుసారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాజీపూర్ లో మంగళవారం ప్రత్యేక వైద్య నిపుణులచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ శ్రీలతతో కలిసి హాజీపూర్ మండల వైద్యాధికారిని లహరి ప్రారంభించారు.ఈ శిబిరాన్ని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్ సందర్శించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. స్పెషలిస్ట్ వైద్య శిబిరంలో డాక్టర్ ఓం ప్రకాష్, డాక్టర్ షబ్బీర్ అహ్మద్ డాక్టర్ కీర్తి డాక్టర్ విక్రమ్ డాక్టర్ ప్రతాప్ డాక్టర్ శిల్ప, ముఖ్యంగా పిల్లల వైద్య నిపుణులు ఎముకలు కంటికి సంబంధించిన పంటికి సంబంధించిన వైద్యులు జనరల్ ఫిజీషియన్, ప్రసూతి వైద్య నిపుణులు స్పెషలిస్ట్ వైద్య సేవలను అందించడానికి చిన్న పిల్లల వైద్య నిపుణులు ఈ శిబిరంలో వైద్య సేవలను అందించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ శిబిరములలో మాతా శిశు సంరక్షణ టీకాలు 14 సంవత్సరముల బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం, అసంక్రమణ వ్యాధులు బిపి, షుగర్,నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.అదేవిధంగా బోర్డు పరీక్షలు ముందు ఉన్నందున మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగించడం దీనికోసం టెలిమానస్ 14416 కౌన్సిలింగ్ కోసం టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ అప్పల ప్రసాద్, సిహెచ్‌ఓ లింగారెడ్డి, రఘుపతి, ఆశ,ఆరోగ్య కార్యకర్తలు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అటెండర్ ఆత్మహత్యాయత్నం

**అధికారిణిపై వేధింపుల ఆరోపణలు**

మంచిర్యాల, మార్చి 10, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా వ్యవసాయ అధికారిణి వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యకు యత్నించావనని అటెండర్ బొల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈ ఘటన జరిగింది. మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖలో అటెండర్గా పనిచేస్తున్న బొల్లి శ్రీనివాస్ కార్యాలయ ప్రాంగణంలో ఆత్మహత్యకు యత్నించారు. వ్యవసాయ అధికారిణి సురేఖ తనపై నిరంతరం వేధింపులకు పాల్పడుతున్నారని, మానసిక ఒత్తిడి తట్టుకోలేక ఈ నిర్ణయం తీసుకున్నానని బాధితుడు పేర్కొన్నారు. సహచరులు వెంటనే స్పందించి అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. జిల్లా జడ్జి కూడా ఆసుపత్రికి వెళ్లి బాధితుడి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బాధితుడి భార్య కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



## పెరక సంఘం మండల కమిటీ ఎన్నిక

జన్నారం, మార్చి 10, ప్రభాతవార్త

జన్నారం మండలం పెరక సంఘం మండల కమిటీని మంగళవారం నాడు అందరి సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. పెరక సంఘం మండల కమిటీ గౌరవ అధ్యక్షులుగా ఎంబడి సత్యం, అధ్యక్షులుగా కానుగంటి శివలింగు,ఉపాధ్యక్షులుగా పేరం శ్రీనివాస్, మెంగని వెంకటేష్, బెడద గోపాల్, మల్యాల మహేష్, శీదార్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా గూడ అశోక్, జాయింట్ సెక్రటరీ కానుగంటి దేవయ్య, జాయింట్ కోశాధికారులుగా పంచేర్పుల మహేష్, బొలిశెట్టి భూమయ్య, పేరం మహేందర్, ప్రచార కార్యదర్శిగా మెండ సురేష్, కార్యవర్గ సభ్యులుగా కంటెం తిరుపతి, అచ్చె వెంకన్న, కోన శ్రీనివాస్, ఆకుల జనార్దన్, అల్లం నరేష్, ఎల్లాపు సుభాష్‌లు ఎన్నికయ్యారు.

## నస్పూర్‌లో పెంపుడు కుక్కల హత్య: కేసు నమోదు

నస్పూర్, మార్చి 10, ప్రభాతవార్త

నస్పూర్ కాలనీలో రెండు పెంపుడు కుక్కలను విషమిచ్చి చంపిన ఘటనపై సీసీసీ నస్పూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీసీ నస్పూర్ ఎస్‌హెచ్‌ఓ ఎం. ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం... షిర్కే కాలనీకి చెందిన పందుల వ్యాపారి సారయ్య ఆహారంలో విషం కలిపి చంపినట్లు బాధితుడు శాతం రంజిత్ కుమార్ ఫిర్యాదు చేశారు. రంజిత్ కుమార్ పెంచుకుంటున్న ఐదేళ్ల నలుపు రంగు, రెండేళ్ల ఎరుపు రంగు కుక్కలు మంగళవారం ఉదయం ఇంటి వద్దే మృతి చెందాయి. కాలనీ వాసులు చూస్తుండగానే సారయ్య ఈ చర్యకు పాల్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ ఎం. ప్రశాంత్ తెలిపారు.



# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

## మార్చి 16న కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపు: బ్రహ్మానందం

**క్యాతన్‌పల్లి, మార్చి 10, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను రూపొందించి వాటి అమలుకు పూనుకుందని, వాటిని వెంటనే రద్దు చేయాలని ఎన్.సి.సి.డబ్ల్యూ.యూ (ఐ.ఎఫ్.టి.యూ) సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్‌ను అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకువస్తుందని ఈ లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా మార్చి 16 న మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణాపూర్ సివిల్ కార్యలయంలో పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడుతూ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఈ నెల 16న కలెక్టరేట్‌ల ముందు నిర్భహించే ధర్నా కార్యక్రమాలను సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్‌లు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పారిశ్రామిక సంబంధాల కోడ్, వేతనాల కోడ్, పని భద్రత పరిస్థితుల కోడ్, సామాజిక భద్రత కోడ్‌లను తెచ్చారని, ఈ కోడ్స్ వల్ల కార్మికులు అనేక హక్కులను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పోరేట్ సంస్థలకు పరిశ్రమలను అప్పజెప్పి, కార్మికులకు ఎలాంటి హక్కులు, సౌకర్యాలు లేకుండా చేయడం కోసం, సమ్మె చేసే హక్కు లేకుండా,సంఘం పెట్టకునే హక్కు లేకుండా చేయడం కొరకు మాత్రమే ఈ కోడ్స్ ను తీసుకురావడం జరిగిందని ఆరోపించారు. పరిశ్రమలను ఎప్పుడైనా మూసేయవచ్చు కార్మికులను ఎప్పుడైనా తొలగించవచ్చు అని, కూడా మహిళలచే రాత్రి పూట విధులు చేయించే పద్ధతిని కొత్త చట్టంలో తీసుకొచ్చారని, 8 గంటల పని నుండి 10, 12 గంటల వరకు పని చేయించే విధానాన్ని తీసు కువస్తున్నారన్నారు. ఫిక్స్‌డ్ టర్మ్, టైంబండ్, ఎంప్లాయిమెంట్ అనేది కొత్త రూపాన్ని తీసుకొచ్చి పర్మనెంట్ ఉద్యోగం అనేది లేకుండా, ఉద్యోగానికి భద్రత లేనటువంటి పరిస్థితిని కల్పిస్తున్నారని మండి పడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజ్జి మల్లేష్, నడిగోట శంకర్, రామస్వామి, ముత్యాల వెంకటేష్, అప్పారావు, నాగరాజు శంకర్, రాణి, నరసమ్మ, లక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న హిందూ జాగరణ్ మంచ్ సభ్యులు

## శ్రీ వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి

### - హిందూ జాగరణ్ మంచ్ పిలుపు

**కాగజ్‌నగర్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ పట్టణంలో ఏప్రిల్ 2వ తేదీన నిర్వహించనున్న శ్రీ వీర హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలని హిందూ జాగరణ్ మంచ్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం కాగజ్‌నగర్‌లోని అగ్రసేన్ భవన్‌లో హిందూ జాగరణ్ మంచ్ కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. వచ్చేనెల ఏప్రిల్ 2న కాగజ్‌నగర్ పట్టణంలో నిర్వహించనున్న శ్రీ వీర హనుమాన్ శోభాయాత్ర ఏర్పాట్లపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. శోభాయాత్ర మార్గం, భద్రతా ఏర్పాట్లు, వాహనాల నిర్వహణ, భక్తుల పాల్గొనడం, స్వచ్ఛంద సేవకుల బాధ్యతలు వంటి అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శోభాయాత్రను భక్తి భావంతో, శాంతియుతంగా, ఘనంగా నిర్వహించేందుకు పట్టణంలోని అన్ని హిందూ సంఘాలు, యువకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ సమావేశంలో హిందూ జాగరణ్ మంచ్ నాయకులు, సభ్యులు, పట్టణానికి చెందిన పలువురు హిందూ బంధువులు పాల్గొన్నారు.



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జెడ్పీ సీఈఓ దుర్గం శంకర్

## ప్రగతి ప్రణాళికలో అందరూ భాగస్వామ్యం కావాలి

### - జెడ్పీ సీఈఓ దుర్గం శంకర్

**దిలావర్‌పూర్, మార్చి 10, ప్రభాతవార్త:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈఓ దుర్గం శంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం దిలావర్‌పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు ఈ ప్రగతి ప్రణాళికను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరచాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఆదేశించారు. వైద్య బృందాలు ప్రజల ఆరోగ్యంపై నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, అర్హులకు అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీఓ గోవర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, వ్యవసాయ అధికారి రాజశేఖర్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కలమడుగు రైస్ మిల్లు యజమానులపై కేసు నమోదు

**జన్నారం, మార్చి 10, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన యాదగిరి లక్ష్మీ కళ్యాణం యాదగిరి స్వదేశీ రావులపై కేసు నమోదు చేసి మంగళవారం అరెస్టు చేసినట్లు లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి తెలిపారు. గ్రామంలోని లక్ష్మీ నరసింహ మోడ్రన్ రైస్ మిల్లును నడుపుతున్న వీళ్ళిద్దరూ 2022, 2023, 2024 సంవత్సరాలకు గాను 8 కోట్ల విలువైన ధాన్యం ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది. అట్టి సొమ్మును ప్రభుత్వానికి చెల్లించనందున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీకళ పోలీసుల సహకారంతో కలమడుగు వెళ్లి పంచనామా నిర్వహించి వాళ్ళిద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి: బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్

**బోథ్, మార్చి 10, ప్రభాతవార్త:**

బోథ్ పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. బోథ్ సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్ ఆధ్వర్యంలో, ఆదిలాబాద్ ఏఆర్కే ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని బోథ్ నియోజకవర్గ ఇంచార్జి ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గజేందర్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాబలమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా కేంద్రాలకు వెళ్లి భారీ ఖర్చుతో వైద్యం చేయించుకోలేని పేద, మధ్యతరగతి ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే నియోజకవర్గంలో అనేకమందికి ఎల్ఓసీ, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన సర్పంచ్ అన్నపూర్ణ మహేందర్, ఏఆర్కే వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సన్నీ రెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజుయాదవ్, కాంగ్రెస్ నాయకులు నరసింహ దాస్, చట్ల ఉమేష్, నాగేందర్, అబ్రార్, రహీముద్దీన్, సాకిర్, అచ్యుత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన తాండూర్ ఎస్సై

**తాండూర్, మార్చి 10, ప్రభాతవార్త :**




తాండూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ప్రసాద్ సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన కిరణ్ కుమార్ హాజీపూర్ ఎస్సైగా బదిలీపై వెళ్లారు. నెన్నెల ఎస్ఐగా పని చేస్తున్న ప్రసాద్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం, శాంతి భద్రత లు పరిరక్షించడానికి కృషి చేస్తానన్నారు. శాంతి భద్రత పరిరక్షణకు అందరు సహకరించాలని ఎస్సై కోరారు.

## గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకం

### * బెల్లంపల్లి డి.ఎల్.పి.ఓ సతీష్ కుమార్

**తాండూర్, మార్చి 10, ప్రభాతవార్త :**

గ్రామీణాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి (డిఎల్పిఓ) సతీష్ కుమార్ అన్నారు. నూతనంగా ఎన్నికైన 15 గ్రామపంచాయల వార్డు సభ్యులకు కొత్తపల్లి రైతు వేదికలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను మంగళవారం డిఎల్పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభల నిర్వహణ, ఆర్థిక వ్యవహారాలు, అభివృద్ధి పథకాల అమలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై వార్డు సభ్యులకు మాస్టర్ ట్రైనర్లు శిక్షణ ఇస్తారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేయాలన్నారు.వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. శిక్షణ తరగతులను వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ అనిల్ కుమార్, ట్రైనర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎల్పిఓ సతీష్

# పరీక్షలు ఆత్మ విశ్వాసంతో రాయాలి

**పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు పాత్ర ఎంతో విలువైనది - రాష్ట్రపతి, అంతర్జాతీయ అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్**

జైపూర్,మార్చి 10, ప్రభాతవార్త

విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఆత్మ విశ్వాసంతో పరీక్ష రాయాలని రాష్ట్రపతి, అంతర్జాతీయ అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ అన్నారు. మంగళవారం టేకుమట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల కొరకు చదువు, బడి తల్లిదండ్రులు.. పరీక్షలు అనే అంశంపై నైపుణ్య అభివృద్ధి కొరకు ప్రత్యేకంగా విద్యార్థులు తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.పీఎం పాఠశాలల ప్రేరణాత్మక వక్త, రాష్ట్రపతి అంతర్జాతీయ అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బడి కోసం మనం.. మన కోసం బడి లక్ష్యంగా తల్లిదండ్రులు సహకారం అందించాలని కోరారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉత్తమ ప్రతిభ చాటడానికి ఎలా చదవాలో, ఒత్తిడిని జయించి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు ఎలా రాయాలో విద్యార్థులకు వివరించారు.అనంతరం ప్రభుత్వం చేపడుతున్న పరిశుభ్రత వారోత్సవాల సందర్భంగా తడి, పొడి చెత్తను వేరు చేసే విధానం పై ప్రయోగాత్మకంగా విద్యారులను భాగస్వామ్యం చేసి చూపించారు. కృత్యాధార ఆటపాటల కార్యక్రమాల ద్వారా విద్యార్థులతో ఉపాధ్యాయులతో మమేకమై సందడి చేశారు. పలువురు విద్యార్థుల్లో భయం పోగొట్టి మాట్లాడించారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు.. బాలల గేయాలు చదివి పిల్లలతో కలిసి చదివించారు. పర్యావరణ రక్షణకై రక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రకృతిమిత్ర ఉత్పత్తుల స్టాల్ ఎంతగానో ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. నీటి వనరులు, జీవవైవిధ్య సంరక్షణ, కాలుష్య రహితం కోసం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మానేసి బట్ట సంచులు ఉపయోగించాలని సూచించి, బట్ట సంచులు బహుమతులుగా అందించారు. అనంతరం తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులతో మమేకమై స్ఫూర్తివంతమైన సందేశంతో విద్యార్థులు తల్లిదండ్రులలో ప్రేరణ కలిగించిన విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల ప్రధాన, ఉపాధ్యాయురాలు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు విద్యార్థులు యోగేశ్వర్ కు పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎన్. జ్యోతి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ కే స్రవంతి, ఐటీ నిపుణులు ఎం. శరత్ చంద్, ఉపాధ్యాయులు పి. వేణుమాధవ్, ఎస్.కె షహీన, ఎస్ అపర్ణ, ఈ.ప్రమీల, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు తల్లిదండ్రులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





## మహిళలను గౌరవించాలి

ఉట్నూర్ మార్చి 10,ప్రభాతవార్త

మహిళాలను ప్రతి ఒక్కరు గౌరవం ఇవ్వాలని ఉపాధ్యాయులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని యంపియూపిఎస్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల లోని మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులను అందజేశారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేసి మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని, వారిని తగిన స్థానం కల్పించాలని, సమాజం లో వారికి గౌరవం ఇవ్వాలని తోటి ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, పాఠశాల చైర్మన్ నైనా, ఉపాధ్యాయులు జగదీశ్, బాదు, రవి కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత టీకాలు

పెంచికల్ పేట్, మార్చి 10, ప్రభాతవార్త :


మండలంలోని పెంచికల్ పేట్ గ్రామ పంచాయతీలో పశువైద్యాధికారి డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో మంగళవారం పశువులు, మేకలకు ఉచిత గాలికుంటూ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ఉచ్చిత గాలికుంటూ టీకాల కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉస్మాన్, వార్డు సభ్యులు తోగయ్య రైతులు పాల్గొన్నారు.




టీకాలు వేస్తున్న డాక్టర్ రాకేష్

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్ రూరల్ ,మార్చి 10, ప్రభాతవార్త :



ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరానికి వచ్చిన 41 మందిని పరీక్షించగా అందులో 26 గురికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడుతుందని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సిర్పూర్ శాసనసభ్యులు, ఫౌండేషన్ అధ్యక్షులు డా. పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి ఈస్గాం పోలీసుల చేయూత

**- విద్యార్థులకు అట్లాస్, ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులు అందజేత**

కాగజ్‌నగర్ రూరల్ ,మార్చి 10, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి ఈస్గాం పోలీసులు తమవంతుగా చేయూతనందిస్తున్నారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలం ఈస్గాం ఎంపీయూపిఎస్ పాఠశాలను ఈస్గాం ఎస్సై కళ్యాణ్ పోలీసు సిబ్బందితో కలిసి సందర్శించారు. విద్యార్థులకు అట్లాసు, ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. అలాగే సైన్స్, టెక్నాలజీ, ఇతర సాంకేతిక రంగాల్లో ఉన్న అవకాశాలను వినియోగించుకుని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తమ తల్లిదండ్రులు, గ్రామం, సమాజానికి గౌరవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు కూడా పాల్గొని విద్యార్థులను అభినందించారు.



టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది, పాల్గొన్న ప్రజాప్రతినిధులు

## ఇచ్చోడలో ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం ప్రారంభం

ఇచ్చోడ, మార్చి 10, ప్రభాతవార్త

పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఇచ్చోడ మండల పశువైద్యశాలలో మంగళవారం ఉచిత గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల సర్పంచ్ జల్లె జాకు, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశువులకు సోకే ప్రాణాంతక గాలికుంటు వ్యాధి నివారణకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండలంలోని రైతులందరూ సంవత్సరానికి రెండుసార్లు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి, వాటిని వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ రామారావు రాథోడ్, మండల పశువైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్, పశు సహాయకురాలు సంధ్య, పశువైద్య సిబ్బంది శ్రీనివాస్, ఉషన్న, శేఖర్, రమేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.



## గోదావరి నది పుష్కరాలపై అధికారులతో సమీక్ష

**- భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్**

నిర్మల్, మార్చి 10, ప్రభాతవార్త:

రానున్న గోదావరి నది పుష్కరాలకు సంబంధించి జిల్లాలో ఏర్పాట్లపై భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పుణ్య స్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచి పటిష్ట ప్రణాళికలతో చర్యలు తీసుకోవాలని వివరించారు. వివిధ శాఖల అధికారులతో వారి ఆధ్వర్యంలో చేపట్టబోయే పనుల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డిపిఒ శ్రీనివాస్, డిఎంహెచ్వో రాజేందర్, వివిధ శాఖల ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక సంఘాల ఆహార ఉత్పత్తుల పరిశీలన

ఇచ్చోడ, మార్చి 10, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న వివిధ రకాల ఆహార ఉత్పత్తులను డీపీఎం వకుళ మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. మహిళల ఇళ్లకు వెళ్లి వారు తయారు చేస్తున్న గారెలు, అరిసెలు, గజ్జులు, కారంపూస, బెల్లపులు, మురుకులు, వివిధ రకాల ఊరగాయల తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీపీఎం మాట్లాడుతూ.. గ్రామీణ మహిళలు తయారు చేసే ఆహార ఉత్పత్తులకు జిల్లా కేంద్రంలో మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని, అన్ని రంగాల్లో ఆర్థిక సహాయ సహకారాలు అందించి స్వయం ఉపాధి కల్పిస్తోందని తెలిపారు. బ్యాంకులు, స్త్రీ నిధి ద్వారా పొందే రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జగదీష్, సీసీ వెంకమ్మ పాల్గొన్నారు.

# పొలిటికల్ సైన్స్‌లో కూనరాజుల సమ్మక్కకు డాక్టరేట్

**- సబర్మతి విశ్వవిద్యాలయం నుంచి ప్రకటన**






బెల్లంపల్లి, మార్చి 10, ప్రభాతవార్త

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పొలిటికల్ సైన్స్ సీనియర్ అతిథి లెక్చరర్ కూనరాజుల సమ్మక్క పీహెచ్‌డీ డాక్టరేట్ అందుకున్నారని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గల సబర్మతి విశ్వవిద్యాలయంలో కూనరాజుల సమ్మక్క పార్ట్ టైం పిహెచ్డి చేశారు. ఆ యూనివర్సిటీలోని సూపర్ వైజర్ డాక్టర్ శివకుమార్ వైష్ గైడ్ షిప్‌లో ఖగఎ సోసియో పొలిటికల్ స్టడీ ఆఫ్ ట్రైబల్ ఉమెన్స్ రోల్ ఇన్ ద పంచాయతీరాజ్ ఇన్స్టిట్యూషన్స్ అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ పరిశోధన పూర్తి కాగా యూనివర్సిటీలో ఓపెన్ వైవా నిర్వహించారు. కూనరాజుల సమ్మక్క వ్యక్తం చేసిన పరిశోధన అంశాలు ఎగ్జామినర్లను సంతృప్తి పరచడంతో సమ్మక్కకు పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రకటించారు.

### బెల్లంపల్లి మహమ్మద్ ఖాసిం బస్తీ నుంచి..

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని మహమ్మద్ ఖాసిం బస్తికి చెందిన కూనరాజుల సమ్మక్క అకాడమిక్ విద్య పూర్తి చేసిన అనంతరం 2000 సంవత్సరం నుండి బెల్లంపల్లి క్లబ్ మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యా వాలంటీర్ ఉపాధ్యాయురాలిగా చేరారు. బెల్లంపల్లి టేకుల బస్తి హై స్కూల్‌లో కంప్యూటర్ ఉపాధ్యాయురాలుగా పనిచేశారు. బెల్లంపల్లి బజార్ ఏరియా బ్రాంచ్ హై స్కూల్‌లో విద్యా వాలంటీర్‌గా విధులు నిర్వహించి ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు సైతం తరగతులు బోధించారు. 2022 నుండి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. 2024 నుండి బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో పీజీ ఎంఏ పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు తరగతులు బోధన చేస్తూ విధులు కొనసాగిస్తున్నారు. ఇలా పాతికేళ్లకు పైగాని ఆమె విద్యారంగంతో అనుబంధం కలిగి ఉన్నారు.

### డాక్టరేట్ సాధనపై సర్వత్రా హర్షం..

కూనరాజుల సమ్మక్క సబర్మతి విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ సీటు పొంది పరిశోధన పూర్తి చేశారు. సమ్మక్క పిహెచ్డి వంటి ఉన్నత డిగ్రీని పొందడం పట్ల యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ , పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ డీన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ వారు, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, తన తల్లిదండ్రులు కూనరాజుల వెంకటి, లక్ష్మి, పోసు, అన్నయ్య కూనరాజుల శ్రీనివాస్, వదినలు, అల్లుళ్ళ,అక్కలు, భావ లు,చెల్లెలు, కుటుంబ సభ్యులు, బంధువులు, ఊరి ప్రజలు, బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, కళాశాల సూపరింటెండెంట్ పుప్పాల శ్రీనివాస్, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, కళాశాల పూర్వ విద్యార్థులు పత్రికా రంగం ప్రింట్, ఎలక్ట్రానిక్, ఆన్లైన్ మీడియా వారు, న్యాయవాదులు ప్రజాప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



## సమీకృత వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి

**- గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి**

దిలావర్‌పూర్, మార్చి 10, ప్రభాతవార్త

సమీకృత వ్యవసాయం ద్వారా రైతులు అధిక ఆర్థిక లాభాలు పొందవచ్చని గ్రామీణాభివృద్ధి అధికారి విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం దిలావర్‌పూర్ మండలంలోని లోలం గ్రామంలో రైతులకు సమీకృత వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేవలం పంటల సాగుపైనే ఆధారపడకుండా పశుపోషణ, కోళ్ల పెంపకం, చేపల పెంపకం వంటి అనుబంధ రంగాలను ఎంచుకోవాలని సూచించారు. పశువుల పెంపకం ద్వారా వచ్చే లాభాలను వివరిస్తూ, వాటికి సోకే వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికత ప్రాధాన్యతను వివరిస్తూ.. గూగుల్ మ్యాప్స్ ద్వారా గ్రామాల్లో ఏ ఏ పంటలు పండిస్తున్నారో సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. అనంతరం స్థానిక రైతుల సాగు వివరాలు, పశుపోషణ స్థితిగతులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం బోస్, పలు గ్రామాల సర్పంచులు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## కుంగ్ ఫూ పోటీలలో మందమర్రి విద్యార్థుల ప్రతిభ

**- పట్టణ ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా**

**బహుమతుల ప్రధానం**

మందమర్రి, మార్చి 10, ప్రభాతవార్త

ధర్మపురి పట్టణంలో ఆదివారం ఆర్గనైజర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ కరాటే పోటీలలో మందమర్రి పట్టణానికి చెందిన విద్యార్థులు పలు విభాగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి పలు అవార్డులు సాధించారని మాస్టర్ జెట్టి కృష్ణ, గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ తెలిపారు. సోమవారం మందమర్రి పట్టణ సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ ఎస్ఐ నరేష్, చేతుల మీదుగా బహుమతులను అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని, చిన్న వయసు నుండే ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దిన మాస్టర్ జెట్టి కృష్ణ మాట్లాడుతూ కుంఫు కరాటే విద్య నేర్చుకోవడం వల్ల విద్యార్థులు, మానసికంగా, శారీరకంగా, ఆత్మస్థైర్యం కోల్పోకుండా మనోధైర్యంగా ఉంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి కుంఫు పోటీలలో తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతి గెలుచుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన జెట్టి కృష్ణ ను విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



## మెమోరియల్ సర్వీస్ సొసైటీ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- మున్సిపల్ వైస్ చైర్మన్ డా. అనిత**

కాగజ్‌నగర్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త



శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ డా. కొత్తపల్లి అనిత అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టిస్పెషలిటీ ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకట లక్షీ ్మ చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 29 మంది హాజరు కాగా వారిలో 13 మందికి శస్త్రచికిత్స అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత మాట్లాడుతూ కంటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్ లు చేపిస్తామని అన్నారు. ఈ ఉచిత కంటి శిబిరం ప్రతి మంగళవారం నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని ప్రజాలందురు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ శ్రీనాథ్, ఐ క్యాంప్ ఇన్చార్జి గోపి పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

హాజీపూర్, మార్చి 10, ప్రభాతవార్త

మంగళవారం రోజు ఆత్మ (అగ్రికల్చర్ టెక్నాలజీ మానేజ్మెంట్ ఏజెన్సీ) ఆధ్వర్యంలో భూసార పరీక్షలు, విశ్లేషణ, సేంద్రీయ-రసాయన యాజమాన్య పద్ధతులు శిక్షణ కార్యక్రమంను ప్రాథమిక సహకార సంఘం పడ్తనపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కృష్ణ మాట్లాడుతూ రైతులు కేవలం రసాయన ఎరువులు మాత్రమే వాడుతున్న సందర్భంలో, రసాయన ఎరువులు తగ్గించుకుంటూ పచ్చిరొట్ట, పశువుల ఎరువులు, నానో యూరియాలతో సమ్మిళితంతో పంటకు పోషకాలు రసాయనాలను ఎరువులను, సూక్ష్మజీవుల చర్యల వలన మాత్రమే మొక్కకు అందించడం జరుగుతుంది. మట్టి నమూనా సేకరణ విధానంలో పొలంలో 5-6 ప్రాంతాల నుంచి మట్టి నమూనాలు తీసుకోవాలి. 15-20 సెంటీమీటర్ల లోతు వరకు తీసుకోవాలి. రాళ్లు, చెత్త తీసేసి మట్టిని కలిపి ఒక నమూనాగా చేయాలి.శుభ్రమైన కవర్‌లో పెట్టి ల్యాబ్‌కు పంపాలి. పశువుల ఎరువు కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, గ్రీన్ మ్యాన్యూరింగ్ (సెస్బానియా, ధైచా పంటలు), జీవ ఎరువులు (అజోటోబాక్టర్, రైజోబియం), జీవామృతం, ఘన జీవామృతం భూమి నిర్మాణం మెరుగుపడుతుంది. సూక్ష్మజీవులు పెరుగుతాయి. దీర్ఘకాలికంగా భూసారం పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి క్రిష్ణ, కర్ణమామిడి సర్పంచ్ బొడ్డు భీమయ్య, పడ్తనాపల్లి సర్పంచ్ యేసయ్య,జిల్లా సహకార శాఖ అధికారి సత్యనారాయణ గారు, ఇఫ్కో ఎస్.ఓ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పంచాయతీ అధికారికి చిరు సత్కారం

జైపూర్, మార్చి 10, ప్రభాతవార్త

మంగళవారం ఇందారం గ్రామ పంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావును గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజొద్దీన్, ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ, వార్డ్ సభ్యులతో కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు, ఇందారం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుమన్‌లు ఉన్నారు.

## ఇందారం గ్రామ పంచాయతీలో సింగరేణి షేప్ నిధులతో బోర్‌వెల్

జైపూర్, మార్చి 10, ప్రభాతవార్త

రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేకానంద ,పెద్దపల్లి ఎం.పి గడ్డం వంశీ కృష్ణల సిఫారసుతో ఇందారం గ్రామ పంచాయతీ పరిధిలోని దొరగారిపల్లెలో రామాలయం వద్ద సింగరేణి షేప్ నిధులతో బోర్‌వెల్ మంజూరు అయినట్లు గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఫయాజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఫయాజ్, ఉపసర్పంచ్ ఎల్కటూరి శివ లు మాట్లాడుతూ మంత్రి వివేక్ వెంకట స్వామి ని కోరిన వెంటనే బోర్ వెల్ సాంక్షన్ చేయించారని కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాపాలనలో భాగంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బేధ లాస్య ప్రసాద్, దగ్గుల రమేష్,మాడుగుల శంకర్, వొల్లాల రవికిరణ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు జానొద్దీన్,మాజీ సర్పంచ్ చిప్పకుర్తి దుర్గయ్య, చిప్పకుర్తి వెంకటి, రాసకొండ రాజం, యువనాయకులు చిప్పకుర్తి సతీష్‌లు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే వెడ్మ భోజ్జుకి ఆహ్వా నిస్తున్న నాయకులు

# ఎమ్మెల్యేకు ఆహ్వానం

**ఉట్నూర్, మర్చి 10, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా 12 వ తేదీ నాడు ప్రమాణ స్వీకారం చేయుచున్న కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణస్వీకారం మహోత్సవానికి ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ని ఆహ్వానించారు. ఆహ్వానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య,దూట రాజేశ్వర్ ఆర్‌టిపి మెంబర్ ,బిరుదుల లాజర్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్, బిక్కి గంగన్న జిల్లా నాయకులు,కొత్తపెల్లి మహేందర్,అచ్చ దేవానందం, అరకిల్లా పరమేశ్వర్, అబ్దుల్ ఖైసర, సావర్కర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న గిరిజన గ్రామంలో మొట్టమొదటి టెలికాన్ఫరెన్స్

**ఉట్నూర్,మార్చి 10, ప్రభాత వార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నార్నూర్ గిరిజన మహిళలకు మల్టీస్పెషలిస్ట్ వర్చువల్ హెల్త్ లీగల్ యాక్సెస్‌ను అందించడానికి స్వశోధన్ ట్రస్ట్ ద్వారా ఈ నెల 11న మొట్టమొదటి టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరుగుతుందని స్వశోధన్ ట్రస్ట్ ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. స్వశోధన్ ట్రస్ట్ దేశ వ్యాప్తంగా తొలిసారిగా ఒక డాక్యుమెంట్ చేయబడిన లక్ష్యాన్ని సాధించడానికి ఇంతకు ముందు ఏ ప్రభుత్వ సంస్థ, జాతీయ స్వచ్ఛంధ సంస్థ / అంతర్జాతీయ సంస్థ చేయని విధంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నార్నూర్, చుట్టుపక్కల గ్రామాల నుండి గిరిజన మహిళలు టెలీ మెడిసిన్, టెలీ గైనకాలజీ, హెచ్.పి.వి. టీకా, ఎన్.సి.డి., మూత్రపిండ సమస్యల నివారణపై ఎ ఐ ఐ ఎం ఎస్ రాయ్‌బరేలి, ఉస్మానియా ఆసుపత్రి వైద్యులతో లైవ్ జూమ్ సంప్రదింపులలో పాల్గొంటారని తెలిపారు. గృహ హింస రక్షణలపై ఎ సి పి, షీ టీమ్ అధికారులతో చట్టపరమైన అవగాహన తరగతులకు హాజరవుతారని, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో ఏక కాలంలో సమన్వయం చేసుకుంటూ భరోసా సెంటర్ కౌన్సెలర్ల నుండి మానసిక ఆరోగ్య మద్దతు పొందుతారని తెలిపారు.

# కల్వకుంట్ల కవిత అరెస్టును ఖండించిన హెచ్‌ఎంఎస్

**నస్పూర్, మార్చి 10, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామంలో పేదల ఇళ్ల కూల్చివేత బాధితులను పరామర్శించడానికి వెళ్లిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అరెస్టును హెచ్‌ఎంఎస్ యూనియన్ తీవ్రంగా ఖండించింది. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో హెచ్‌ఎంఎస్ అధ్యక్షులు తిప్పారపు సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి పొన్నగంటి అశోక్ ఈ అరెస్టును ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. పేదల పక్షాన నిలిచిన నాయకులను పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. అనేక ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను హైడ్రా పేరుతో నిర్ధాక్షిణ్యంగా కూల్చివేయడం సరైంది కాదని నేతలు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వం రాజకీయ ప్రత్యర్థులను, బీద మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకుని కూల్చివేతలు చేపడుతోందని మండిపడ్డారు. పెట్టుబడిదారులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ అనుకూల రాజకీయ నాయకులు బఫర్ జోన్లలో చెరువులను ఆక్రమించి వ్యాపార సముదాయాలు నిర్మిస్తే వారి జోలికి వెళ్లడం లేదని విమర్శించారు. కేవలం సామాన్య ప్రజలను హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలని హితవు పలికారు. పేదల హక్కుల కోసం పోరాడుతున్న కల్వకుంట్ల కవితను అడ్డుకోవడం, అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం తన వైఖరి మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించి ప్లాస్టిక్‌ను పారద్రోలండి

**- జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు**



ఇందారం గ్రామంలో సర్పంచ్ ఫయాజ్‌తో కలిసి డ్రైనేజిని పరిశీలిస్తున్న డిపిఓ



టేకుమట్ల గ్రామంలో ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్, జిల్లా పంచాయతీ అధికారి

**జైపూర్, మార్చి 10, ప్రభాతవార్త**

గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించి ప్లాస్టిక్ ను పార ద్రోలాలని జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వర్ రావు అన్నారు. మంగళవారం జైపూర్ మండలంలోని ఇందారం, రామారావు పేట, టేకుమట్ల గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా గ్రామాలలో చేపట్టిన పనులను మండల పంచాయతీ అధికారి బాపు రావుతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీలలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్లు,కాలువలను శుభ్రం చేయించి అవసరమైన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.తడి చెత్త,పొడి చెత్తను ఇంటి వద్దనే వేరు చేయాలన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని,తడి చెత్త తో తయారైన వర్మీ కంపోస్ట్ ఎరువును,పొడి చెత్తలను విక్రయించి, గ్రామ పంచాయతీకి ఆదాయం సమకూర్చాలని అన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించి ప్రతీ డ్రైన్ ఎండకి కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మించాలని అన్నారు. బృహత్ పల్లె ప్రకృతి వనాలు పల్లె ప్రకృతి వనలను, స్మశాన వాటికలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఇంటి పన్ను 100 శాతం సకాలంలో వసూలు చేయాలని అన్నారు. అనంతరం, గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను పరిశీలించి, గ్రామ ప్రజలందరూ ప్లాస్టిక్ వస్తువులను వాడకుండా స్టీల్ పాత్రలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ఫయాజుద్దీన్, ఉప సర్పంచ్ లు ఎలక్కటూరి శివ, పులి రాజశేఖర్, నామాల నాగరాజు, బల్ల వెంకటేష్, గోనె ప్రవీణ్ వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శి రజిత,ఏ సుమన్, శ్రావణి గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయాలను తల్లిదండ్రులకు బహుమతిగా ఇవ్వండి

**కెరమెరి, మార్చి 10, ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు ధర్మపురి వెంకటేశ్వర్లు

విద్యార్థులు తాము సాధించిన విజయాలుమను తలిదండ్రులకు బహుమతిగా అందజేయాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు ధర్మపురి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని లోని కెరమెరి, అనార్ పిల్లి, మోడి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలల 10 వ తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలకు సిద్ధం చేయుటలో భాగంగా మోటివనల్ తరగతులు నిర్వహించారు. ఈ సమావేశంలో .పదవ తరగతి విదార్థులకు వ్యక్తిత్వ వికాస, లక్ష్య సాధనపై అవగాహన సదస్సు నిర్వహించగ మోటివేషనల్ స్పీకర్ ధర్మపురి వెంకటేశ్వర్లు విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని విడిచి పెట్టి ఎలాంటి అపోహలకు లోను కాకుండా ధైర్యంగా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలన్నారు.ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయాలని, చదువుపై నిజమైన ఆసక్తిని పెంపొందించుకోవాలని అన్నా రు.క్రమ శిక్షణతో ప్రణాళికా బద్ధంగా చదువుతూ సందేహాలను వెంట వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు .ఐదు శుత్రాలను వివరించారు.నిరంతర సాధన, చెడు అలవాట్లకు , సెల్ ఫోన్ మరియు సినిమాలకు దూరంగా ఉండడం, రోజు ఎనిమిది గంటల నిద్ర, శారీరక వ్యాయామం, మానసిక భావోద్రేకాల నియంత్రణ తోనే జీవితంలో రాణించవచ్చని వివరించారువిదార్థుల బలాలు,బలహీనతలు,అవకాశాలు,అవరోధాలను గుర్తించి వాటిని ఎలా ఎదుర్కోవాలో ప్రయోగాత్మకంగా వివరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన ఏసీఏం ఓ ఉద్ధవ్ మాట్లాడుతూ విద్య తోనే విద్యార్థుల కు బంగారు భవిష్యతు ఉంటుందని పేర్కొన్నారు .విద్యార్థుల అందరి తల రాతలు మార్చేది విద్య ఒక్కటే అని ఉద్భోధించారు ప్రధానోపాధ్యాయులు పంచపుల ప్రేమ్ దాస్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నా రు

# గ్రామ ప్రగతికి వార్డు సభ్యులే దిక్సూచి: డిపిఓ భిక్షపతి

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు



శిక్షణ కార్యక్రమంలో డిపిఓ

**పెంచికల్ పేట్, మార్చి 10, ప్రభాతవార్త :**

గ్రామాల సామగ్రాభివృద్ధి వార్వ్వ సభ్యుల చిలుకైన భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంది అని జిల్లా పంచాయతీ రాజ్ అధికారి భిక్షపతి పేర్కొన్నారు. మండలంలోని ఎల్కపల్లి రైతు వేదికలో కొనసాగిన వార్డు సభ్యుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి అభివృద్ధి కార్యక్రమాల్లో వాటి సభ్యుల అత్యంత కీలకమని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో వార్డు సభ్యులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభలను సక్రమంగా నిర్వహిస్తు ప్రజల అవసరాలను ప్రభుత్వానికి తెలియజేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయడంలో భాద్యతయుతంగా వ్యవహారించాలని తెలిపారు. శిక్షణ ద్వారా పొందిన అవగహనను గ్రామ అభివృద్ధికి ఉపయోగిస్తే మంచి ఫలితాలు సాధ్యమావుతాయన్నారు. అంతకుముందు దర్గోపల్లి, ఎల్కపల్లి గ్రామలలో జరుగుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పారిశుధ్య పనులను సర్పంచులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ హరిప్రసాద్, ఎంపిడిఓ ఆల్బర్ట్, ఎంపిఓ మహేందర్, ఎపిఓ సతీష్, సర్పంచులు రాంచందర్, కృష్ణవేణి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.